50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

Regd. No. H. NL 18. విడిప్రతి 50 పైసలు శుక్రవారం 27-4-1979

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 50 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 16

జెరాక్స్ (ఫోటోస్టేట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
Rtn. డి. సి. హరిబాబు
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు
దస్తావేజులు, మార్కులిస్టులు, వివాహ ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు, రేడియో డయాగ్రాములకు కాపీలు తీసియివ్వబడును.

అన్నిరకముల ఇనుపసామానులు, కమ్ములు, బండిపట్టాలు, ఆంగ్లేర్లు మరియు రేకులు, పైపులు, హోంజ్ సంస్థలు, పారలు, పలుగులు వగైరాలకు విక్రేయంకి.
రామా స్టీల్స్
(హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు)
(ట్రంకురోడ్డు - జిల్లా హోల్‌సేల్ వద్ద)
నెల్లూరు-1 ఫోన్ : [illegible]

# త్వరలో..అతిత్వరలో... కొందరుమంత్రులకు ఉద్వాసన మరికొందరికి స్థానచలనం!

( మా హైదరాబాదు ప్రతినిధి )

పంచాయితీ ఎన్నికలు జరుగుతాయా? మంత్రివర్గంలో మార్పులు, చేర్పులు జరగబోతున్నాయా? రాష్ట్రరాజధాని రాజకీయ వర్గాలలో నిరంతరం వినవచ్చే ఈ ప్రశ్నలకు ఇదమిత్థమైన సమాధానాలు దొరకడంలేదు. పంచాయితీ ఎన్నికలు జరుగుతాయని చుట్టుముట్టిన పత్రికా విలేఖరులకు మంత్రివర్గ విస్తరణ విషయమై అవునని, కాదని సమాధానమివ్వలేదు ముఖ్యమంత్రి. తప్పదాటుగా జవాబులు చెప్పి తప్పించుకున్నారు. మంత్రివర్గ విస్తరణ ప్రశ్నే లేదని ఒకతట్టు అంటూ, పరిపాలనా పాట వినబడని సంచలనం, హడావుడివున్నాయి. విందులాగిందులు జోరుగా సాగుతున్నాయి; సమావేశాలు సమాలోచనలు విరివిగా జరుగుతున్నాయి; గుసగుసలు వినవస్తున్నాయి. వీటి స్వభావమేమిటో, స్వరూపమేమిటో పరిశీలకులకు అంతుబట్టడంలేదు. ఎవరికి తోచిన ఊహలు వారు చేసుకుంటున్నారు; ఎవరికి నచ్చిన విధంగా వారు

## పంచాయితీఎన్నికలమాటలేనట్టే

అంటే ఎట్లా అయితే ఎవరూ నమ్మడంలేదో, అట్లానే మంత్రివర్గ విస్తరణ జరగదని అన్నా ఎవరికీనమ్మకం కుదరడంలేదు. అసలు ముఖ్యమంత్రి చెన్నారెడ్డి మంత్రివర్గంలో మార్పులు సిద్ధంచేసుకునే ఢిల్లీ నుంచి దిగినాడని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. విమానాశ్రయంలో తనను వాన్ని పెంపొందించేందుకు మార్పులు చేయడం సర్వసాధారణమేనని మరొక మాట అన్నారు. ఆయన మాటలను బట్టి మంత్రివర్గ విస్తరణ ఉంటుందనిగానీ, లేదని గానీ స్పష్టంగా చెప్పడానికి వీలులేదు.

ఐతే నాలుగు రోజులనుంచి హైదరాబాదు రాజకీయవర్గాలలో బయటికి కనబడ చెప్పుకొంటున్నారు.

ముఖ్యంగా మూడు విషయాలు రాజకీయ వర్గాలలో నలుగుతున్నాయి. ఒకటి-ఇందిరా కాంగ్రెస్ భవిష్యత్కార్యక్రమం; మరొకటి-పంచాయితీ ఎన్నికలు; ఇంకొకటి-మంత్రివర్గ విస్తరణ. స్పెషల్‌కోర్టులని నియామకానికి వ్యతిరేకంగా ప్రజాభి

—కొరవ 7 వ పేజీలో



ఉదయగిరి క్లస్టర్ విద్యుత్పథక ప్రారంభోత్సవ వేదికమీద కేంద్రమంత్రి పి. రామచంద్రన్, శాసనసభాపతి దివి కొండయ్యచౌదరి, ప్రతిపక్ష నాయకులు గౌతు లచ్చన్న, శాసనసభ్యుడు ఎం. వెంకయ్యనాయుడు. —వార్త 5 వ పేజీలో

PHONE: 1843

M.B., B.S
ENTRANCE

Classes from
10-5-1979

RAJU
TUTORIALS

H. O.
Chakali Street,
NELLORE.

Branch:
Opp: Fish Market,
NELLORE.

అందాల హరివిల్లు
అతిత్వరలో ప్రారంభం!

నెరజాణలకు తప్ప
నేతి మిఠాయిలకు
నెల్లూరు పేరు పొందలేదు.

ఆ కొరత తీర్చేందుకు
మద్రాసు బస్టాండు ప్రక్కన
వెలుస్తున్నదొక "స్వీట్ హోం"

★

హోటల్ మురళీకృష్ణ వారిచే నిర్మించబడిన
మురళీకృష్ణా భవన్
(స్వీట్స్, సావరీస్, కూల్ డ్రింక్స్ హోమ్)
మద్రాసు బస్టాండు - నెల్లూరు

# బాష్పాంజలి ....

పౌరభరకు విదేశాలకు ఎగుమతి అవుతున్న ముడిసరుకు
మైకా ఖనిజానికి అపారమైన తన శాస్త్ర విజ్ఞానంతో, స్వానుభవంతో
వెండికన్న విలువదెప్పించిన ధీశాలి, వ్యాపారదక్షుడు

# పొన్నలూరు కోటారెడ్డిగారు



జననం : 23-11-1912 మరణం : 23-4-1979

అఖిలభారత మైకా సలహాసంఘాలలో, ప్రమోషన్ కౌన్సిల్సులో సభ్యులుగా, శాశ్వత ప్రతినిధిగా, ఉపాధ్యక్షులుగా వారు మైకా పరిశ్రమకు ఎనలేని కృషిచేశారు. ఈనాడు కండెన్సర్సు వంటి అతి సున్నితమైన ఎన్నోరకాల ఇన్సులేషన్ పరికరాలను మాచేతులమీదుగా తయారుచేయించి పాశ్చాత్య మార్కెట్లలో భారతదేశ మైకా కార్మికుల నైపుణ్యాన్ని గుర్తింపజేసినవారు-

శ్రీ కోటారెడ్డిగారు

వందలాది మైకా కార్మికులకు జీవనోపాధి కల్పించిన విశాల దయాసముద్రులు-

శ్రీ కోటారెడ్డిగారు

ఎంతో సంస్కారము, మానవత, దాతృత్వము మూర్తీభవించిన మహనీయులు-

శ్రీ కోటారెడ్డిగారు

**తే 23-4-79 ది మద్రాసులో దివంగతులై**

మమ్ము శోకసాగరంలో ముంచివెళ్ళారు.

వారి పునీతాత్మకు

## ఇవే మా శ్రద్ధాంజలులు

—— ఇట్లు ——

సిబ్బంది, మరియు వర్కర్లు

కాంటినెంటల్ ఎక్స్‌పోర్ట్సు అండ్ ఇంపోర్ట్సు కంపెని, గూడూరు

కాంటినెంటల్ డై ఎలక్ట్రికల్స్, పొన్నలూరుపురం, గూడూరు

మీనాక్షి సుందరం మైకామైన్సు, (ప్రైవేటు) లిమిటెడ్, ఊటుకూరు (రాపూరు తాలూకా)

# మరణాలు

(6 వ పేజి కొరవ)

యున్నారు. ఆయన దానధర్మాలు చాలా వరకు గుప్తంగా జరిగేవి. కవిపండితులను, కళాకారులను చేరనమంచా, కాదనకుండా ఆదరించేవారు. గూడూరులో ఏ ఓ టా పెద్దన జయంతి జరపడానికి ఆయన ఆర్థిక సహాయం అందించేవారు.

మాజీ ఎం. ఎల్. సి. శ్రీ పొన్నలూరు వీరరాఘవరెడ్డి వీరి అన్న. సోదర ప్రేమకు ఆదర్శంగా ఉండేవారు ఇద్దరూ.

కోటారెడ్డిగారి భౌతికకాయం బుధవారం మధ్యాహ్నం గూడూరుకు తీసుకొచ్చారు. సాయంత్రం దహన సంస్కారక్రియల దాకా ఎడతెగని ప్రవాహంగా జనం శ్రద్ధాంజలి ఘటించారు. సాయంత్రం వి. ఆర్. క్లబ్ ఆధ్వర్యంలో, శ్రీ అల్లూరు ఆదిశేషారెడ్డి అధ్యక్షతన సంతాపసభ జరిగింది.

కోటారెడ్డిగారి మరణానికి ముదివర్తి కొండమాచార్యులుగారు అర్పిస్తున్న అశ్రుతర్పణం ఇది.

పొన్నలూరువంశ పల్లె మల్లివన
మాధవుండు, మధుర మంజుభాషి
పుణ్యకీర్తి, శాంతమూర్తి కోటారెడ్డి
హరిహరీ! దయార్ద్ర చిత్తమిందె
సరససాహిత్యవేత్త, అజాతశత్రు
దిగ్దిగంత కీర్తి, ఆశ్రితాభీష్టదాయి
సత్యవచనుండు పరమ సౌజన్యశాలి
అరుగ దారేండ్లకే దివి కరిగె నకట!
ఒక పద్యమొ ఒక గద్యమొ
ఒక పాటయొ మాటవిన్న ఉప్పొంగి కవి
ప్రకరమ్ము దనుపు రసిక
ప్రకాండునకు గూర్తు అశ్రుబాష్పాంజలులన్

## కవయిత్రి జయలక్ష్మమ్మ

రాపూరువాసి, కవయిత్రి, విద్యాంసురాలు శ్రీమతి పెనుబల్లి జయలక్ష్మమ్మ (67) 24 తేది ఆకస్మికంగా కన్నుమూశారు. జయలక్ష్మమ్మ కవిత్వం భక్తిరసభరితం. మధుర భావమంజులం. ఆమె వేణుగోపాల శతకం, భీతియా అనే రెండు పద్యకావ్యాలలోనే ఆంధ్రసాహిత్యలోకంలో ఒక ప్రత్యేకత, విశిష్టత పొందింది. భీతియా కావ్యానికి శ్రీ గడియారం వేంకటశేషశాస్త్రి పీఠికరాస్తూ" ....ఈ కావ్యమంతయును మొదటినుంచి చివరవరకు నవ్యమైన యొక పేదావ, అవిచ్ఛిన్నమైన యొక ఉదారము. లలితపదబంధమైన సుకుమారశయ్య, నవనవోన్మేషమైన ధారాశ్శి లము అన్నియు పరిమళించుచుండగా నొక పద్యమయ పుష్పహారముగ్రుచ్చి యీ కవయిత్రి యటు భీతియాబాయికి, ఇటు తెలుగు సరస్వతికి యర్పించి యలంకరించినది'' అన్నారు.

జయలక్ష్మమ్మ గొప్ప విదుషీమణి, శాస్త్రీకురాలు, సంస్కారశోభన్యాలు, జ్ఞానవైరాగ్యాలు రూపుదాల్చినమాన్యురాలు. ఎందరికో చదువుసంధ్యలు గరపిన పుణ్యచరిత ఆమె. రాపూరులో ఆమెఇల్లు సాహిత్యసరస్వతీచరణ మంజీర ధ్వనులు నిత్యం వినవచ్చే ఒక ఆలయం. ఆమె కెవ్వరూలేరు; కానీ అందరికీ ఆమె కావల్సినవారు. ఆమె వైదుష్యం, శేముషి అందరికీ వెల్లడయినవికావు. ఆమె 'పేటికాంతర్గతరత్నం.'

జయలక్ష్మమ్మ రాసినవి రెండుకావ్యాలే అయినా, రెండూ రాశికెక్కిన రచనలు. సభలు, సన్మానాలకు ఆమె చాలాదూరం. ఆ ఇల్లే ఒక పరశాలగా, అందులో దానొక సిద్ధయోగినిగా జీవితంగడిపి నిశ్శబ్దంగా వెళ్ళిపోయిందామె. కాఫీతప్ప మరేమీ తీసుకోకుండా 45 ఏళ్ళు గడిపింది. మనజాతిలోకూడా ప్రశాంత గంభీరత విడవలేదామె. అ ప్రేమమూర్తికి, కారుణ్యస్వరూపిణికి, చదువుల తల్లికి మా నివాళి.

*

# శ్రద్ధాంజలి



నీ మృదు మధుర వచస్సులు
నే మరువను కోటరెడ్డి! నీ రూపెవుడున్
నా మదిని గోచరించును
నీ స్మృతి ఇటు నన్ను దుఃఖనీరధిముంచెన్

నారాయణమ్మ కథ నీ
పేరట కృతి బొందినావు ప్రియమారంగా
తారకలు సూర్యచంద్రులు
ధారుణి గలదాక కీర్తి తనరెదు నీకున్

నీ కూర్మి అన్న, బిడ్డల
నీ కొమరు ననుక్కమారు నీ ప్రియసతినిన్
శోకాబ్ధి ముంచి నీవే
లోకము విడనాడి నాకలోకమ్ముజనితే!

కవివర్యుల పోషించితి
పవిరళ ధనమిచ్చి నిత్య మధికప్రీతిన్;
ఎవరీ గూడూరు పురిన్
కవుల నికన్ జేరదీసి కాచెడువారల్?

నాయీ తుది జోహారులు
చేయెత్తి యొసర్చుచుంటి చేకొను మయ్యా!
ఆ యమర ధామమందున
నీయాత్మ సుఖించు దేవనివహముగొల్వన్

అనపల్లి సుబ్బరామిరెడ్డి
కందరామాయణ కర్త.


## పర్సనల్ డైరీ పోయింది

తే 13-4-79 దీ శుక్రవారం కోవూరు నుండి పాటూరికి మోటార్ సైకిల్లో పోతూ వుండగా ప్లాస్టిక్ బుట్టలోని డైరీ పడిపోయింది, అందులో కొన్ని ముఖ్యమయిన కాగితములు వున్నవి. డైరీ తెచ్చియిచ్చిన వారికి తగిన-బహుమతి యిస్తాము

పి. బాబూనాయుడు
C/o. జమీన్‌రైతు - నెల్లూరు

Prestige ప్రెస్టీజ్

ప్రెషర్ కుక్కరు



SALES & SERVICE

బాబు ఎలక్ట్రానిక్స్
కాపువీధి - నెల్లూరు
ఫోన్ 1212

## జమీన్‌రైతు చందా

| | |
|---|---|
| సంవత్సర చందా | రు 25-00 |
| 6 మాసములకు | రు 13-00 |
| విడిప్రతి | రు 00-50 |

# బాష్పాంజలి



మా సంస్థకు పునాదివేసి, అది దినదిన ప్రవర్ధమానమై ఇంతటి ఉన్నత స్థితి పొందడానికి మూలస్తంభమై నిలిచిన సాహిత్య కళాప్రియులు, దయార్ద్ర హృదయులైన పూజ్యులు,

## శ్రీ కోటారెడ్డి గారికి

ఇవే మా జోహారులు.

పరమేశ్వరుడు వారి పవిత్రాత్మకు శాంతి చేకూర్చుగాక!

అధ్యక్షులు
డా॥ వై. జె. ప్రభాకరరెడ్డి

కార్యదర్శి
ఓ. జనార్దనరావు

సంస్కృతీ సమ్మేళనం, గూడూరు.

# శ్రద్ధాంజలి



జననం
23-11-1912

నిర్యాణం
23-4-1979


త్యాగశీలి, కళామయ హృదయులు

## శ్రీ కోటారెడ్డిగారి

పవిత్రాత్మకు శాంతి చేకూర్చుమని దైవాన్ని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి మా సానుభూతి తెల్పుకొంటున్నాము.

ఇట్లు,
బి. రఘురామయ్య, మరియు
వల్లూరు మధుసూదనరావు
ఎక్సైజు కాంట్రాక్టర్సు,
నెల్లూరుజిల్లా.

# శ్రద్ధాంజలి



మా గ్రామాభ్యుదయానికి అహర్నిశలు కృషిచేసిన శాంతమూర్తి

## శ్రీ పొన్నలూరు కోటారెడ్డిగారి

పవిత్రాత్మకు ఇవే మా శ్రద్ధాంజలులు

చెన్నూరు గ్రామ రైతుసంఘం

## నెల్లూరు ముచ్చట్లు

( 8 వ పేజీ కొరవ)

గాయి. ఇంత తొలగా ఇంతకుముందు ఏ పరీక్షలూ జరగలేదు, విద్యార్థులేకాదు-అందరూ ఐ రె నె గిం చి ప్రవ ర్తించారు. ఇలాగా మళ్ళీ పరీక్షలు పెడతామని విద్యా మంత్రి చేసిన ప్రకటన విద్యార్థులను, తల్లి దండ్రులను గగ్గోలు పెడుతున్నది. రీఎగ్జామినేషను పెట్టినా విద్యార్థులు వాటికి హాజరు కాగలిగే స్థితిలో లేరు.

ఈ పరీక్షల ప్రహసనం విద్యాశాఖకే అవమానకరం. దాన్ని సరిదిద్దుకోవడానికి ఎంత ప్రయత్నించినా, పోయిన ప్రతిష్ట తిరిగిరాదు. దళ. సిగ్గుచేటు!

### దొంగల భయం

టౌనులో మళ్ళీ దొంగలభయం జాస్తి అవుతోంది. మొన్న 23 వేది రాత్రి కామ శెలవారి అగ్రహారంలో దొంగలు వకి ఇంటి సామాను వగైరా ఎత్తుకపోయారట. అదేరాత్రి కస్తూరిదేవినగర్లో అడ్వొకేట్ శ్రీ ఎ వి రమణారెడ్డి యింట్లో దొంగతనానికి ప్రయత్నం జరిగింది. కుక్క అరుపుతో దొరుకుతిసనట్లున్నారు. అరాత్రే ఆ వీధిలోనే మరిరెండు ఇళ్ళలో కూడా అదేవిధంగా అలికిడయింది.

వేస్తవారంరాత్రికూడా ఆ వీధిలోనే మళ్ళీ దొంగలు తిరిగినట్లున్నారు. అదృష్టం బాగుండి, ఎవరిసొత్తూ పోలేదుకానీ, ఆ ప్రాంతీయులు భయభ్రాంతులై వున్నారు.

పోలీసు కాస్త హుషారుగా ఉండక పోతే మళ్ళీ దొంగతనాలు పెచ్చరిగిపోతాయి. దర్గామిట్టలో 5 టౌను పోలీస్ స్టేషను పెట్టామని ఎ. టి. చెప్పారు. ఇంతదాకా ఆ ప్రయత్నమేలేదు. ఆ ప్రాంతాల్లో మరీ భద్రత లేకుండాపోయింది.

### సూకరోపాఖ్యానం

విస్కో ఫ్యాక్టరీ అవతలవున్న కార్మిక వాడలలో పందులబాధ మితిమీరి పోతున్నది. ఆ చుట్టుపక్కల ఎక్కడా ఒక చెట్టు వేసుకోవడానికికూడా లేదు. వేమర పాటుగావుంటే మట్టితో పెట్టిన ఇంటి గోడలనుకూడా కుళ్లగించి పారేస్తున్నాయి. రాత్రిపూటకూడా వాటి కాపురం అక్కడే.

ఈ సహజీవనంవల్ల కార్మికులుపడుతున్న పాట్లు ఇన్నన్నికావు. మునుపైతే పంచాయతీ ప్రభువుల ఇష్టారాజ్యం. ఇటువంటి సూకరోపాఖ్యానాలు వారి చెవిన వేసినా ఫలసంవుండేదికాదు. ఇప్పుడు ఆ రాజ్యాన్ని మునిసిపాలిటీ ఏలుతున్నది. కార్మికులగోడు కమీషనర్ గారు ఆలకించాలని మనవి.

### బుచ్చి వ్యాపారి అరెస్టు

కిరోసిన్, డీసలు బ్లాకులో అమ్ము తున్నాడనే ఆరోపణమీద బుచ్చిరెడ్డిపాళెం వ్యాపారి దాచూరి శంకరయ్యను విజిలెన్సు శాఖీయులు పలపన్ని పట్టుకొన్నారు. అతను డీసలు లీటరు 2 రూపాయలకు అమ్ముతుండినాడట. శంకరయ్యను అరెస్టుచేసి, రిమాండుకు పంపారు. అతని దగ్గర వున్న 3 వేల లీటర్ల డీసలాయిలు విజిలెన్సు ఇన్స్పెక్టరు శ్రీ టి. తులసీరాం స్వాధీనం చేసుకొన్నారు.

డీసలు, కిరోసిన్, బ్లాకులో అమ్ముతున్నది ఇతనొక్కడేకాదు. టౌనులోకూడా కిరోసిన్‌ధర రెండుఅణాలవలా వరకు పలుకుతున్నది. శంకరయ్య దొరికిపోయాడు. దొరకని దొంగలు దొరలలాగా తిరుగుతున్నారు.

### ధాన్యం ధరలు

| | | |
|---|---|---|
| మొలగొలుకులు | (పాతవి) | 800.00 |
| ,, | (కొత్తవి) | 780.00 |
| ,, | (9672) | 720.00 |
| ,, | (9674) | 750.00 |
| మసూరి | | 800.00 |

★

## భక్త్యంజలి



మా గూడూరు పురపాలక సంఘాధ్యక్షులుగా బహుకాలం పరిపాలన చేసి, పట్టణాభ్యుదయానికి ముఖ్యంగా మంచినీటి సౌకర్యానికి ఎనలేని కృషి సల్పి ఎంతో దయార్ద్ర హృదయంతో మా సంక్షేమానికై పాటుపడిన మహనీయులు

### శ్రీ కోటారెడ్డి గారు

భౌతికంగా ఇక లేరు. అయినా మా హృదయాలలో శాశ్వతంగా నిల్చిపోయారు.
వారి ఆత్మకు శాంతి కలుగుగాక!

గూడూరు మునిసిపల్ సిబ్బంది మరియు వర్కర్లు, గూడూరు.

## కుసుమాంజలి



ఈ ధర్మసంస్థ స్థాపనకు ఎంతో కృషచేసి సంస్థ తరఫున ఎన్నో పవిత్ర ధర్మకార్యాలకు, ముఖ్యంగా గూడూరు ప్రభుత్వ ఆస్పత్రిలో వార్డు, మున్సిపల్ ఆస్పత్రి భవన నిర్మాణాలకు కారణభూతులైన కరుణామూర్తి

### కోటారెడ్డి గారికి

శ్రద్ధాంజలులు ఘటిస్తున్నాము.

ఇట్లు,
పొన్నలూరు చెంగారెడ్డి మెమోరియల్ ట్రస్ట్
గూడూరు

## శ్రద్ధాంజలి



మా పెదనాయన

### చుండి రంగపనాయుడు

తే 16-4-79 ది మమ్ములను దుఃఖసాగరములో ముంచి స్వర్గస్థులైనారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ: భగవంతుడు ఆయన ఆత్మకు శాంతిని ప్రసాదించమని ప్రార్థిస్తూ.

సోమినేని చంద్రశేఖరనాయుడు
తలుపూరు ,, రవికుమార్ నాయుడు

## శ్రీ తల్పగిరి రంగనాథస్వామివారి పుష్పపల్లకి మహోత్సవ ఆహ్వానము

స్వస్తిశ్రీ సిద్ధార్థినామసంవత్సర వైశాఖ శుద్ధ పంచమి మంగళవారము తే 1-5-79 దిన నెల్లూరుటవును, రంగనాయకులపేట శ్రీ రంగనాథస్వామివారి సన్నిధిలో వేంచేసియుండు శ్రీ భగవద్రామానుజ (ఉడయవర్ల) అవతార (జయంతి) రోజున శ్రీ రంగనాథస్వామివారికి పుష్పపల్లకియుందును, శ్రీ ఉడయవర్లకు విశేష పుష్పాలంకారముతోకూడి వైభవోపేతముగా భక్తవదాన్యులగు ఉభయదాతలచే జరిపించబడును. కాన ప్రియ భక్తాగ్రేసరులెల్లరు విచ్చేసి, నదరు కార్యక్రమములో పాల్గొని, శ్రీవారి ఉత్సవ వైభవమును తిలకించి, శ్రీవారి కృపాకటాక్షములకు పాత్రులగుదురని ప్రార్థించుచున్నాము.

—కార్యక్రమము—

తే 1-5-79 ది రాత్రి 10-30 గంటలకు శ్రీ రంగనాథస్వామివారికి శ్రీ ఉడయవర్లకు పేట ఉత్సవము నేత్రానందముగా ప్రారంభమగును.

ఉభయకర్త : శ్రీ గుండ్రా వెంకటకృష్ణారెడ్డి, రాజమ్మగారలు

ఇట్లు,
దేవస్థాన పాలకవర్గము

## స్మృత్యంజలి



తమ జన్మస్థానాన్ని మరచిపోక కుగ్రామమైననూ అప్పర్ ప్రయిమరీ స్కూలు స్థాపించి, ప్రభుత్వ సహకార మేమాత్రం లేకుండా సుందరమైన విశాలభవనమును మాకు ప్రసాదించిన పూజ్యులు మితభాషి, సౌమ్యులు, నిగర్వి అయిన

### శ్రీ కోటారెడ్డి గారి

ఆత్మకు మా జోహార్లు

పొన్నలూరు శ్రీనివాసులురెడ్డి
విద్యార్థులు మరియు సిబ్బంది
ప్రాథమికోన్నత పాఠశాల, కొమరిక.

# అతిత్వరలో ★★★ (మొదటిపేజీ కొరవ)

పార్టీయాన్ని సమీకరించాలనే ఆలోచన ఒకటుంది. అది శీఘ్రంగానే జరగవచ్చునని అనుకొంటున్నారు.

పోతే- పంచాయితీ ఎన్నికలు — జూన్ 14 నుంచి 30 తేదీలోగా జరపాలని అనుకొంటున్నట్టు ముఖ్యమంత్రి అన్నారు. ఐతే రిజర్వేషన్లను సవాలుచేస్తూ హైకోర్టులో వేసిన రిట్లమీద వచ్చే తీర్పు తర్వాతగాని తుదినిర్ణయం తీసుకోలేమనికూడా అయన్నారు. తీర్పు ఈరోజో రేపో వస్తుంది. ఐనా ఈ అడ్డంకులన్నీ ఒకటి రెండు రోజులలో వైదొలగి, పంచాయితీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ రాగలదా అన్న అనుమానం ఉంది. ఈ పరిస్థితులలో, వ్యవహారం న్యాయస్థానాలలో ఉండడాన్నిబట్టి, పంచాయితీ ఎన్నికలకు ప్రస్తుతానికి తిలోదకాలు వదులుకోవల్సినట్లే ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

ఇక మంత్రివర్గ విస్తరణకు సంబంధించి అన్నీ ఊహాగానాలుగానే ఉన్నాయి. త్వరలో, అతిత్వరలో మంత్రివర్గ పునర్నిర్మాణం జరుగుతుందని; దాదాపు ఆరు ఏడు మంది మంత్రులకు ఉద్వాసన తప్పదని; మరికొందరికి స్థానచలనం ఉండగలదని అంటున్నారు. ఉద్వాసనకు నోచుకొనబోయేవారు ఎవరెవరు అంటే, రకరకాల పేర్లు వినవస్తున్నాయి. ఐతే అవన్నీ ఊహాగానాలే కాబట్టి నమ్మకంగా చెప్పడానికి అవకాశంలేదు.

శాఖల పునర్విభజనలో ఇరిగేషన్ శాఖలు మూడూ చేతులు మారవచ్చునంటున్నారు. వాటితోపాటు రవాణా, సాంఘిక సంక్షేమం, విద్యుచ్ఛక్తి, అడవులు, గృహవసతి, గనులు, చేనేత, చక్కెర పరిశ్రమ శాఖలలోకూడా మార్పులు జరగవచ్చునంటున్నారు. ఇకపోతే, విద్యాశాఖ, హోంశాఖ, దేవాదాయశాఖలలో మంత్రుల మార్పు ఉంటుందో లేదో తెలియదు. ఈ శాఖల పునర్విభజనలో కొన్ని మంత్రుల కోరికమీద జరిగితే, మరికొన్ని రాజకీయావసరాల దృష్ట్యా, కొన్ని పరిపాలనా సౌలభ్యంకోసం జరుగవచ్చునట.

కొత్తగా మంత్రివర్గంలో ఎవరినైనా చేర్చుకోవడం జరుగుతుందా? జరిగితే వారెవరెవరు? ఇవి ఇంతదాకా అంతుబట్టని ప్రశ్నలు. కొందర్ని మంత్రివర్గంనుంచి తొలగించడమంటూ జరిగితే, మరికొందర్ని తీసుకోవడం జరుగుతుంది. ఇవిరెండూ ఒకదానిమీద మరొకటి ఆధారపడివుంటాయి. అంతకంటే ప్రస్తుత పరిస్థితుల్లో చెప్పుకోగల్గిందేమీలేదు. ★

## జనవాణి

(3 వ పేజీ కొరవ)

నిజానికి ఆయన పట్టుబట్టి సాధించాల్సిన పనకార్యాలు వేరే వున్నాయి. ప్రపంచంలో ఉరిశిక్షకంటే, గోవధ పాశవికమైంది కాదు. మరణశిక్ష పేరుతో ఎందరినో నిర్దాక్షిణ్యంగా చంపేస్తున్నారు. మృగప్రాయమైన అటువంటి సాంప్రదాయాలను రద్దుచేయమని వినోభాజీ పట్టుబడితే ప్రపంచం హర్షిస్తుంది. ఈ అమానుష మానవ వధను నిషేధించగలిగితే ప్రపంచ చరిత్రలో ఆయనపేరు శాశ్వతంగా నిలిచిపోతుంది. అంతేకాని మతద్వేషాలు రెచ్చగొట్టగల గోవధనిషేధంతో ఆయన వున్న మంచిపేరును చెడగొట్టుకోవడం మంచిది కాదు.

నెల్లూరు —జింధ్యం రవీంద్రప్రసాద్

### బస్సుల్లో బూతుపాటలు

ఈమధ్య పల్లెలకుపోయే ఒకటి రెండు బస్సులలో స్పీకర్లు పెట్టి టేపురికార్డర్లద్వారా పాటలు వినిపిస్తున్నారు. మామూలుగా అది కాలం అనుమతిస్తే బస్సులలో రేడియోలు ఏర్పాటు చేస్తుంటారు. వాటివల్ల ప్రయాణీకులకు కాలక్షేపం జరుగుతుంటుంది, సమయానికి వార్తలుకూడా వినే అవకాశం కలుగుతుంది.

అయితే నెల్లూరు—పురిణి, పొన్నపాడు-కావలి, బస్సులలో టేపురికార్డర్లు పెట్టారు. వాటినిండా బూతుపాటలే. అవికూడా చెవులు దిబ్బళ్లేసేటంత గట్టిగా పెడతారు. రోడ్డుమీద బస్సు ఎక్కించుకుంటే, వాటికి అనుగుణంగా ఈలలు, చిటికెలు. ఆడవాళ్లే కాదు, పరువుగల మగవాళ్లుకూడా సిగ్గుతో తలవంచుకోవలసి వస్తుంది ఆ బస్సులలో. అసలు ఇటువంటి బూతుపాటలు బస్సులలో ఎట్లా అనుమతించారో తెలియదు. ఇకనైనా అధికారులు వాటిని తొలగించే ఏర్పాట్లుచేయాలి.

ఎల్లాయపాళెం —గండవరపు లీలావతి ★



ఆం. ప్ర. సర్వీసస్టాఫ్ సంఘంవారు 15 తేది నెల్లూరులో నాట్యాచార్య కోరాడ నరసింహారావు బృందంవారి నృత్యప్రదర్శనం ఏర్పాటుచేశారు. ఆకార్యక్రమంలో నెల్లూరు జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ కె. రాధాకృష్ణమూర్తి కుమార్తె కుమారి గౌరి కృష్ణ తరంగం, మండూక శబ్దం నృత్యాలు అద్భుతంగా ప్రదర్శించింది. ఈమె కోరాడ శిష్యురాలు.

TOPMOST
FITTING
IN
BELLS
—visit—
BHARANI'S
CITY TAILORS
(Upstair of Vijaya Bank)
TRUNK ROAD
NELLORE
Phone : 444

WANTED
For a Metalliferous Open Cast Mine in Malarastra (Near Nagapur) One Foreman, one Mining-mate, one blaster and one diploma holder in mining. Fresh candidates can also apply
H. M. PAVRI, Salpekar Bldg. Rani Jhansi Square.
Sitabuldi. NAGPUR-440012.

ఆపరేటరు కావలెను
ప్లాస్టిక్ కేను, పాలిథిలిన్ సంచులు తయారు చేయుటలో అనుభవంగల ఆపరేటరు కావలెను. నెలకి జీతం రు 500 వరకు యివ్వబడును
వి. యస్. ప్లాస్టిక్స్
సంతపేట, నెల్లూరు

Personal & Postal
Coaching
SECOND BATCH STARTING
FROM
JUNE FIRST WEEK

| | |
|---|---|
| AMIE | Civil Elec. Mech. |
| Grad ITE | (Electronics) |
| AM Ae SI | (Aeronautical) |
| AMI Chem. E | (Chemical) |
| AMIAE | (Automobile) |
| LCE LME LEE | |
| Draughts Man, | Civil, |
| Fitter, Electrician etc., | |

PROSPECTUS : Rs. 2/-
Contact :
Rtn. Vommina Subrahmanyam
President
Sri Sarvodaya College of Technology
BARRACKS :: NELLORE

## పుష్పాంజలి ●●●



మా కళానికేతన్‌లో ఒకరుగా, మా సంస్థ పురోభివృద్ధికి మూలకారకులుగా వుంటూ—

పరమపదించిన

శ్రీ పొన్నలూరు కోటారెడ్డిగారి

ఆత్మకు

శాంతిని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తూ

వారి కుటుంబానికి

మా ప్రగాఢ సంతాపాన్ని తెలుపుకొంటున్నాము.

| ప్రెసిడెంటు | కార్యదర్శి |
|---|---|
| షేక్ గౌస్ బాషా | బి. ప్రభాకరరావు |

శ్రీ కాళిదాస కళానికేతన్ - గూడూరు

ఆల్విన్ రెఫ్రిజిరేటర్లు
ALLWYN
India's only
refrigerator with
ROLL BOND
Freezer.



Available in 7 sizes
ALLWYN
India's largest-selling refrigerator
SALES & SERVICE
బాబు
ఎలక్ట్రానిక్స్
కాపువీధి - నెల్లూరు
ఫోన్ : 1212



## సంతాపము

నమ్మినవారు, శ్రేయోభిలాషి శ్రీ చుండి శ్రీనివాసులునాయుడుగారి తండ్రి

**చుండి రంగపనాయుడు**

18-4-79 తేదీ పరమపదించినారని తెలిసి చింతిస్తూ ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపము తెలియజేస్తున్నాను.

టి. శిద్దారెడ్డి
సిమెంట్ మర్చంట్ - గూడూరు.

జమీన్‌రైతు చందా

| | |
|---|---|
| సంవత్సర చందా | రు 26-00 |
| 6 మాసములకు | రు 13-00 |
| విడిప్రతి | రు 00-50 |

# .. ప్రేమాంజలి ..



1895లో స్థాపితమైన మా
పెళ్లేటి రామిరెడ్డి క్లబ్‌కు
గత ముప్పయి
సంవత్సరాలుగా ఏకైక
గౌరవాధ్యక్షులుగా వుంటూ—

క్లబ్ సర్వతోముఖాభి
వృద్ధికి అహర్నిశలు
కృషిచేసిన స్థితప్రజ్ఞుడు,
మహా మనిషి—

జననం : 23-11-1912 మరణం : 23-4-1979

# పొన్నలూరు కోటారెడ్డి బి. ఏ.,

**23-4-79** మాకు శాశ్వతముగా దూరమైపోయారు.

ఆయన మూర్తీభవించిన సౌజన్యరాశి; గంభీర హృదయుడు. అజాత శత్రువు; శాంతమూర్తి, కోపతాపాలెరుగని కారుణ్యమూర్తి. అజరామరమైన కీర్తిగాంచిన మేధావి. పరిపాలనా దక్షుడు. ఉన్నతాదర్శాలకు అంకితమైన ఉత్తమ పురుషుడు. తమ సమున్నత ఆదర్శాలు క్లబ్‌లో సజీవంగా నెలకొల్పారు. ఎన్నో సాహిత్యకార్యక్రమాలకు, కళా ప్రదర్శనలకు క్లబ్‌ను కేంద్రంగాపించారు. విద్యావితరణాలు రూపుదాల్చిన పూజ్యులు కోటారెడ్డిగారు యిక మాకులేరు. మాసంస్థకు పెట్టని కోట కోటారెడ్డిగారు యిక రారు. వారి నిష్కళంక నిరుపమాన సేవలు స్మరిస్తూ, వారి పవిత్రాత్మకు ప్రేమ కుసుమాంజలి ఘటిస్తున్నాము. వారి కుటుంబానికి మా ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నాము.

గూడూరు శంకరరెడ్డి (కార్యదర్శి) మరియు పూడి లక్ష్మీనారాయణ (కోశాధికారి)

గౌరవనీయులైన సభ్యులు

పెళ్లేటి రామిరెడ్డి క్లబ్ - గూడూరు

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)